# అభివృద్ధి, సంక్షేమమే.. శ్రీరామరక్ష



గోల్నాకలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేశ్

**● ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్**

గోల్నాక, నవంబర్ 21: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తన గెలుపునకు శ్రీరామరక్ష అని నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే తన గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ముందున్న కాలేరు వెంకటేశ్ మంగళవారం అంబర్‌పేట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలోదుర్గానగర్, అజాద్ నగర్, ప్రేంనగర్ తోపాటు కమలానగర్, న్యూ కమలానగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ముమ్మర ప్రచారం నిర్వహించారు. వందలాది మంది పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, గత ఐదేండ్లుగా తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ మహిళలు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



న్యూ కమలానగర్‌లో బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తున్న కాలేరు



న్యూ కమలానగర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కాలేరు



దుర్గానగర్‌లో మంగళ హారతులతో కాలేరు వెంకటేశ్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

# కాలేరుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న గండికోట జనార్దన్, బీఆర్‌ఎస్ నాయకులు



న్యూనల్లకుంటలో
ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు మణికాంత్



జమాల్‌బస్తీలో కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా
ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు భీష్మాదేవ్, కృష్ణాగౌడ్ తదితరులు

అంబర్‌పేట/ కాచిగూడ, నవంబర్ 21: అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ఆయన కుమారుడు కాలేరు మణికాంత్ మంగళవారం నల్లకుంట డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, నాయకులు, కార్యకర్తలతో కలిసి న్యూనల్లకుంట, బాయమ్మగల్లీ తదితర ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

**బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి..**

ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గండికోట జనార్దన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరత్‌రాజ్ ముదిరాజ్, రెడపాక రాము, అంజయ్యచారి, రాజన్, దేవేందర్, నర్సింగ్‌యాదవ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

**బలమైన శక్తిగా బీఆర్‌ఎస్ పార్టీ..**

అభివృద్ధే ధ్యేయంగా అంబర్‌పేట నియోజకవర్గాన్ని అహర్నిశలు కృషి చేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కాచిగూడ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ నాయకుడు భీమాగౌని కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా జమాల్‌బస్తీ, మోతిమార్కెట్ ప్రాంతాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లవి, శాంతి, ప్రతిభ, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఓయూ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఫిలాసఫీ, హిందీ, సైకాలజీ తదితర విభాగాల ఎంఏ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## పలు పరీక్షల తేదీలు ఖరారు..

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సులతో పాటు వివిధ కోర్సుల పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ అనలిటిక్స్, బీబీఏ, బీఎస్సీ, బీకామ్, బీకామ్ ఆనర్స్ తదితర కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షల తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## వైస్ చాన్స్‌లర్స్ రీసెర్చ్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీలో వైస్ చాన్స్‌లర్స్ రీసెర్చ్ అవార్డ్ – 2024కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2022 డిసెంబర్ 1 నుంచి 2023 నవంబర్ 30 వరకు కనపరిచిన ప్రతిభ ఆధారంగా ఈ అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. యూ నివర్సిటీ అధ్యాపకులను పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ప్రోత్సహించేందుకు వైస్ చాన్స్‌లర్స్ రీసెర్చ్ అవార్డును రెండేళ్ల నుంచి ప్రదానం చేస్తున్నారు. ఈ అవార్డు కింద ప్రశంసాపత్రం, ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందజేయనున్నారు. యూనివర్సిటీకి చెందిన రెగ్యులర్ అధ్యాపకులతో పాటు కాంట్రాక్ట్ అధ్యాపకులు సైతం ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అఫిలియేటెడ్ కళాశాల అధ్యాపకులకు కూడా ఒక అవార్డును అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అధ్యాపకులు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచిన దరఖాస్తును నింపి, సంబంధిత ధృవపత్రాలను జతచేసి వచ్చే నెల 6లోగా యూజీసీ డీన్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దానితో పాటు దరఖాస్తు పీడీఎఫ్ కాపీని deanug cou<\@>osmania.ac.in, vera. deanu gcou<\@>gmail. com కు ఈ మెయిల్ పంపించాలని అన్నారు. ఇతర వివరాలకు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు.

## నేడు ఉమంగ్-2023 వేడుకలు..

కాచిగూడ, నవంబర్ 21: బర్కత్‌పుర అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఉమంగ్–2023 ఫ్రెషర్స్‌డే వేడుకలను నేడు ఉదయం 9 గంటలకు నాగోల్‌లోని కల్యాణలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు బర్కత్‌పుర అవంతి కళాశాల సెక్రటరీ సాయిరాం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టరేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. శ్రీనగేశ్, పారిశ్రామికవేత్త పంకజ్ త్రివేది, అవంతి కళాశాలల వ్యవస్థాపకుడు, చైర్మన్, ఎమ్మెల్యే, ఎం. శ్రీనివాసరావు పాల్గొంటారని పేర్కొన్నారు.


**NOTICE**

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT JAYASHANKAR BHUPALPALLY**

**I.A. No. 50 of 2022**
**In O.S. No. 299 of 2022**

Between:
Kunadi Aruna Devi ...Petitioner/Plaintiff
And
Kunadi Sudarshan Reddy ...Respondent/ Defendant

**To**
Kunadi Sudharshan Reddy, S/o. Narayana Reddy, C/o. J.Anantha Reddy, R/o. H.No. 2-12/2, Apartment No. 201, Durgabai Deshmukh Colony, Nallakunta, Hyderabad.

Please take notice/ summon that the above I.A. and suit is posted to 01-12-2023 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 01-12-2023 by 10.30 a.m. in person or through an Advocate to file your counter and written statement. Failing which the matter will be heard and decided in your absence.

Date:19-10-2023,
"By order of the Hon'ble Court"
Sd/- **G.VIJAYAPAL REDDY, K. SATYANARAYANA REDDY,** Advocates,
H.No. 1-9-942, Postal Colony, Hanumakonda Dist.,
Cell: 9381860970, 9989305111.